ntnews.com

ప్రజల మాట ప్రగతి బాట

# మేడ్చల్ నియోజకవర్గం

## కారు, బైక్ ఢీకొని యువకుడు మృతి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 6:** కారు, బైక్ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఓయువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పోచారం ఐటీసీ పోలీస్ స్టేషన్ పరిధి అన్నోజిగూడలో సోమవారం రాత్రి జరిగింది. పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి కథనం ప్రకారం..హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారి అన్నోజిగూడ డీ మార్ట్ సమీపంలో యాదాద్రి జిల్లా బీబీనగర్‌కు చెందిన దావత్ భాను(33) జోడిమెట్లలోని మేధా కంపెనీలో పని చేస్తున్నాడు. సోమవారం సాయంత్రం విధులు ముగించుకుని అన్నోజిగూడలోని డీ మార్ట్‌కు వెళ్లి తన బైక్‌పై రాంగ్ రూట్‌లో వెళుతుండగా ఎదురుగా వచ్చిన కారుఢీకొట్టింది. దీంతో అతను కిందపడగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



బోడుప్పల్ గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గం.

**బోడుప్పల్, నవంబర్6:** సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం దృష్టికి గంగపుత్రుల సమస్యలను తీసుకెళ్లి సంఘం బలోపేతానికి కృషిచేస్తానని నూతన అధ్యక్షులు కూర బాలరాజు అన్నారు. బోడుప్పల్ గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అధ్యక్షునిగా కూర బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా బంగారి కుమారస్వామి, కోశాధికారిగా లింగమూర్తి, ఉపాధ్యక్షులుగా జగన్నాథం, ప్రభాకర్, అశోక్, సత్యనారాయణ, ఉపకోశాధికారిగా అశోక్, ప్రచార కార్యదర్శిగా రాజేశ్వర్, సంయుక్త కార్యదర్శులుగా నాగరాజు, సూరయ్య, భిక్షపతి, సత్యనారాయణ, యాదగిరి, కార్యనిర్వాహణ కార్యదర్శులుగా మనోహర్, అనిల్, రాజేందర్,దేవరాజు, బాలకిషన్, సలహాదారులుగా మధుసూదన్, మల్లేశ్వరరావు, శ్రీనివాస్, యాదగిరి, రాజారాం, , కార్యవర్గ సభ్యులుగా భీమరాజు, నర్సింగరావు, శివకుమార్, నాగరాజు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో స్థానిక గంగపుత్రులు, కాలనీవాసులు ఉన్నారు.

## కీసరగుట్టలో మహాన్యాస రుద్రాభిషేకం

**కీసర,నవంబర్6:** కీసరగుట్ట భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం వేదపండితులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. శివభక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి పంచామృతంతో ప్రత్యేక అభిషేకాలు చేశారు.

## ఫాంహౌస్‌ల్లో పోలీసుల తనిఖీలు

**శామీర్‌పేట, నవంబర్6:** ఎన్నికల కోడ్‌ను ఉల్లంగిస్తే చర్యలు తప్పవని సీఐ నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. మేడ్చల్ జోన్ ఎస్‌వోటీ –శామీర్‌పేట పోలీసులు సంయుక్తంగా సోమవారం ఫాంహౌస్‌ల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించలేదన్నారు.

## మహిళ అదృశ్యం

బాలానగర్, నవంబర్ 6: ఓ మహిళ ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కె. భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌కు చెందిన గుంటి అలివేలుకు మతిస్థిమితం సరిగా ఉండడం లేదు. రోజు మాదిరిగానే శనివారం తన కుమారుడు గుంటి కుర్మయ్య పనికి వెళ్లిన తర్వాత అలివేలు ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అలివేలును బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో తెలిసిన వారు గుర్తుపట్టి ఆమె కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పారు. వెంటనే వారు నర్సాపూర్ చౌరస్తాకు వచ్చి చూడగా కన్పించలేదు. చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## పీఎఫ్ మాథ్యూస్‌కు వోవి విజయన్ పురస్కారం

బాలానగర్, నవంబర్ 6 : ఫిరోజ్‌గూడలోని నవీన సాంస్కారిక కళా కేంద్రం (ఎన్‌ఎస్‌కేకే) హైస్కూలు వోవి విజయన్ పురస్కారం ప్రదాన కార్యక్రమం జరిగింది. సోమవారం ఎన్‌ఎస్‌కేకే హైస్కూలు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కేరళ సాహిత్యంలో ప్రతిభ కనబరుస్తున్న వారికి ప్రతియేటా స్కూలు నిర్వాహకులు పురస్కారాలా ప్రదానం చేపడుతారు. ఈ యేడాది లఘుచిత్ర రచయిత పీఎఫ్ మాథ్యూస్‌కు అందజేశారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, రచయిత దామోదర్ మాజో, ఎన్‌ఎస్‌కేకే చైర్మన్ ఎంఎం థామస్‌ల చేతుల మీదుగా మాథ్యూస్ అవార్డు అందుకున్నారు. అవార్డుతో పాటు ఆయనకు రూ.50ల నగదు పురస్కారం, ట్రోఫీ, అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మళయాల పుస్తక ప్రదర్శన నిర్వహించారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా శామీర్‌పేట మండలం దేవరయాంజాల్ మంత్రి మల్లారెడ్డి నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్న అశేష జనవాహిని



రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి మల్లారెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు

- మంత్రి చామకూర మల్లారెడ్డి
- తూంకుంట,దేవరయాంజాల్‌లో మంత్రి రోడ్ షో
- హాజరైన అశేష జనవాహిని



తూంకుంట మున్సిపాలిటీలోని సింగాయిపల్లి-హకీంపేట వార్డులో కౌన్సిలర్ సురేశ్, బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం

**శామీర్‌పేట,నవంబర్6:** తెలంగాణకు సంపద పెంచేది సంక్షేమం రూపంలో పేదోళ్లకు పంచేది సీఎం కేసీఆరే అనే విషయాన్ని ప్రజలు మరిచిపోవద్దని మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం తూంకుంట మున్సిపాలిటీలోని తూంకుంట, దేవరయాంజాల్‌ల్లో సోమవారం మంత్రి రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వ డంలో ఆలస్యం చేసి వంద లమంది పిల్లల ప్రాణాలను బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదని మంత్రి అన్నారు.ప్రధానిమోదీ గ్యాస్ సిలిండర్ రేటును రూ.1200లకు పెంచి ప్రజలపై పెనుభారం మోపాడని అన్నారు. ప్రజా సమస్యలు తెలిసిన సీఎం కేసీఆర్ తెలంగాణలో ప్రజలకు రూ.400లకే సిలిండర్ ఇస్తారని చెప్పారు. 18ఏండ్లు నిండిన ప్రతి మహిళకు బీమాను మార్చి నుంచి అమలు చేస్తామన్నారు. ఆరోగ్య శ్రీని రూ.15 లక్షలు పెంచడంతో పాటు రైతుబంధు రూ.10 వేల నుంచి రూ.16వేలకు పెంచడం జరుగుతుందని, పింఛన్ రూ.2వేల నుంచి వచ్చే ఏడాది రూ.3వేలు, మూడేండ్లలో రూ.5 వేలు చేస్తామన్నారు. ఇలా సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి ప్రజల మనిషి, సంక్షేమానికి నిలువెత్తు రూపం కేసీఆర్‌ను గెలిపించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, కౌన్సిలర్లు పాండు, రాజ్‌కుమార్‌యాదవ్, సురేశ్, హరిబాబుగౌడ్, నర్సింగ్‌రావు, ఉమశ్రీనివాస్, నర్సింగ్‌గౌడ్, యాదమ్మనర్సింగ్, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్‌యాదవ్, నాలిక యాదగిరి, కో ఆప్షన్ సభ్యుడు షఫీఉల్లాబేక్, శ్రీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు రాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ సునీతాలక్ష్మి, పార్టీ నాయకులు ప్రవీణ్‌గౌడ్, కృష్ణారెడ్డి, మహేశ్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, హనుమాన్‌దాస్, నర్సింహారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే మోరీలేసినట్లే

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మోరీలో వేసినట్లేనని మంత్రి అన్నారు. ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్ పార్టీకే ఉందని మంత్రి అన్నారు. దేవరయాంజాల్‌లో నిర్వహించిన రోడ్ షోలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీరు, కరెంటు ఇవ్వకుండా ప్రజల ఊసురుపోసుకున్నారని అన్నారు.కానీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఇంటింటికీ నల్లా నీరు, విద్యుత్, ఆసరా పింఛన్ వంటి ఎన్నో కార్యక్రమాలతో ప్రజలు అవసరాలను ఎప్పటికిప్పుడు తీరుస్తూ వస్తున్నాడని తెలిపారు. ఈ ఊరు ప్రజలకు గుర్తుందో లేదో అప్పుడు దేవరయాంజాల్ ఊళ్ళకు పిల్లను ఇవ్వాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి. ఎందుకంటే అప్పుడు తొవ్వని బాయి లేదు, వేయని బోరు లేదు నీటికి కటకట ఉండేదే. కానీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో గోదావరి కృష్ణ నీటిని ఇంటింటికీ తీసుకురావడం జరిగిందన్నారు. 46వేల చెరువులు ఎండకాలంలో కూడా నిండు కుండలాకళకళలాడుతున్నాయన్నారు.

# చెప్పిందే చేస్తా..చేసేదే చెప్తా..

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, నవంబర్ 6 : చెప్పిందే చేస్తా..చేసేదే చెప్తా.. అబద్ధం చెప్పడం అలవాటు లేదు అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌తో కలిసి ఫతేనగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో రోడ్ షో నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కాలనీ సంఘాల ప్రతినిధులు, బస్తీ సంఘాల ప్రతినిధులను కలిసి తాను చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముందుగా మహిళలు మంగళహారతులతో హారతిచ్చి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. భరత్‌నగర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్‌తో సమావేశం, జేపీనగర్, భరత్‌నగర్ వెజిటేబుల్ మార్కెట్ యూనియన్, హెచ్‌పీ రోడ్డు, ప్రభాకర్‌రెడ్డినగర్, శివశంకర్‌నగర్, ఎల్బీఎస్‌నగర్, ఇందిరాగాంధీపురంలో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో, మోచిసంఘం, ఆల్విన్ సొసైటీ, ఆర్య వైశ్య సంఘం, సర్దార్ పటేల్‌నగర్, నేతాజీ కాలనీ, లలో కాలనీ అసోసియేషన్లు, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా కాలనీ, బస్తీసంఘాల నేతలు, సభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు